మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఎంపి బిబిపాటిల్‌కు దసరా శుభాకాంక్షలు



బిబిపాటిల్‌ను కలిసి దసరాశుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**సదాశివపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** దసరా పండగ సందర్బంగా సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు శివశ్రీ బిబిపాటిల్‌ను సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మధు శేఖర్, జిల్లా సమాజం పెద్దలు శివశ్రీ అడికే జగదీశ్వర్, శివచంద్రకుమార్‌పాటిల్, శాంతుకుమార్‌లు హైద్రాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారతీనగర్‌లో దసరా వేడుకలు



దసరా వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టుకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. దసరా వేడుకల సందర్భంగా సొసైటీ ఆఫీస్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం రావణ దహన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



ఏడుపాయల్లో వనదుర్గమ్మకు పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

## ఏడుపాయల్లో ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### అమ్మవారిని పల్లకిలో ఊరేగింపు.. పాల్గొన్న ఇఫ్కో డైరెక్టర్

**పాపన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్స వాలు ఘనంగా ముగిసాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని నిత్యం ఆలయ గర్భగుడిలోని మూల విరాట్ విగ్రహా నికి, గోకుల్ షెడ్‌లో ఉత్స వ విగ్రహానికి ఓ రూపలో పట్టు వస్త్రాలతో అలం కరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయం పాఠకులకు విధి తమే.

**ఉత్సవంలో పాల్గొన్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి**

దేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ముగింపు రోజు అమ్మవారికి అందంగా అలంకరిచిన పల్లకిలో ప్రతష్టించుకుని గోకుల్‌షెడ్ నుంచి భాజాభజంత్రీలలో కీర్తనలు ఆలపిస్తూ మంజీరా నది పాయల వరకు ఊరేగింపు కొనసాగింది. మంజీరా పాయలో వేదమంత్రాలు వల్లిస్తూ నిమజ్జనం చేశారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు శాలువాలతో సత్కరించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని పూజించి ఉత్స వాల్లో పాల్గొన్నారు.

## మంత్రి హరీశ్‌రావును కలిసిన మున్సిపల్ చైర్మన్, పాలకవర్గం



మంత్రి హరీశ్‌రావుతో మున్సిపల్ చైర్మన్, పాలకవర్గం

**గజ్వేల్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం అందించిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు స్ఫూర్తితో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పల్ పాలకవర్గం రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పల్ చైర్మన్ రాజమౌళి పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రి హరీశ్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్‌పి చైర్మన్ మణికొండ లక్ష్మికాంతారావులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలుచేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుండగా త్వరలోనే దేశ వ్యాప్తంగా ఇక్కడి పథకాలు కెసిఆర్ సారథ్యంలో విస్తరింపజేయ నున్నట్లు తెలిపారు. మున్సి పల్ పాలకవర్గం ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రజా సమస్యలను పట్టించుకోవాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సి లర్లు తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, బబ్బూరి రజితగౌడ్, బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, శీర్ల శ్యామలమల్లేశ్‌యాదవ్, బొగ్గుల చందు, రహీం, ఉప్పల మెట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగా ధ్యానం కేంద్రం ప్రారంభించిన అదనపు కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అశాంతిని దూరం చేసి మానవులు ప్రశాంత, ఆరోగ్య వంతమైన జీవితం గడుపుటకు ఏకైక సాధనం యోగా అని జిల్లా అదనపు కలెక్టర్ రాజర్షి షాఅన్నారు. శ్రీ వేంకట సాయి ఫ్రెండ్స్ అసోసియేషన్ పోతిరెడ్డిపల్లి వారిచే స్పాన్స ర్ చేయబడిన యోగా ధ్యాయం కేంద్రంను బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ పార్క నందు అదనపు కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజర్షి షా మాట్లాడుతూ యోగాను ప్రపంచ దేశాల్లో అనేక దేశాలు వారి దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకొని ఆరోగ్య వంతమైన జీవితాలను పొందుచున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జూన్, 21న అంతర్జాతీయ యోగాదినోత్స వాన్ని జరపడం మన దేశం అదృష్టమని, అలాంటి యోగా ధ్యాన కేంద్రాన్ని ఈ అసోసియేషన్ ముందుకు వచ్చి స్పాన్స ర్ చేసి, నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటసాయి ఫ్రెండ్స్ అసోసియేన్ అధ్యక్షులు వాటర్స్ అసోసియే షన్ గౌరవ అధ్యక్షులు లయన్ శంకరి విజయేందర్‌రెడ్డి, 32వ వార్డు కౌన్సి లర్, అసోసియేషన్ అడ్వైజర్ నాయికోటి రామప్ప, కార్యదర్శి లయన్ ఎం వెంకటేశం, వాటర్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సంగారెడ్డి యోగా సమితి అధ్యక్షులు ఎన్ మోహన్‌రెడ్డి, సహజయోగా జిల్లా కో-ఆర్డినేటర్ కిరణ్, విద్యా నగర్ యోగా సెంటర్ కీలక నిర్వహకులు టిఅల్లంరెడ్డి, కే కిష్టారెడ్డి, బినవా జ్‌రెడ్డి, సతీష్, మురళి, అంజయ్య, ఫ్రెండ్స్ అసోసియేషన్ కోశాధికారి కే సంగయ్య, సభ్యులు పి ప్రకాశ్, రమేశ్, క్రిష్ణారెడ్డి, బస్వరాజు, విజయభాస్కర్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్

**జహీరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని మాజీ మంత్రి గీతారెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి సమక్షంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తును తరలివచ్చి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, బిరేదార్ శ్రీనివా స్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, ఝురాసంగం జడ్పీటిసి సభ్యులు వినీలా నరేష్, నాయకులు భీమయ్య, మల్లికార్జున్‌రెడ్డి, మనోద్దిన్, నాగిశెట్టి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ డిసిసిబి చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టి పిసిసి సభ్యులు నరోత్తం

# అంబరాన్నంటిన దసరా సంబరాలు

## రావణ దిష్టి బొమ్మల దహనం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని ఆయా గ్రామాల్లో, పట్టణాలలో బుధవారం దసరా ఉత్స వాలు ఘనంగా జరిగాయి. దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రజలు దసరా ఉత్స వాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం చిన్నా పెద్దా నూతన వస్త్రాలు ధరించి హనుమాన్ దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాలకు వెళ్లి శమి పూజలు చేశారు. పాల పిట్టను చూసి గ్రామాల్లో, పట్టణాలలో ప్రజలు కేరింతలు కొట్టారు. అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. విజయ దశమి సందర్భంగా పట్టణాలతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

**ఉత్సవాల్లో మంత్రి, ప్రజా ప్రతినిధులు, నాయకులు**

దసరా ఉత్స వాల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సిద్దిపేట పట్టణ మున్సి పల్ పరిధిలోని నర్సా పూర్‌లోని అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా ఉత్స వాల్లో పాల్గొన్నారు. అలాగే నర్సా పూర్ చౌరస్తాతో పాటు రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన రావణాసురిని దిష్టి బొమ్మల దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి దసరా ఉత్స వాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మున్సి పల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, మాజీ కౌన్సి ర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, టిఅర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యల కనకయ్య, పార్టీ శ్రేణులు నాగిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, వివిధ పార్టీల నేతలు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్దయెత్తున్న పాల్గొని రావణాసురిని దిష్టి బొమ్మ దహనాన్ని అసక్తిగా తిలకించారు.

**సీపీ కార్యాలయంలో..**

సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలోని పెద్దకోడూరు గ్రామ శివారులో గల సాయుధ దళాల కార్యాలయంలో సీపీ ఎన్.శ్వేత దుర్గాదేవి నవరాత్రోత్స వాలో భాగంగా అయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమ ంత్రాలతో శాస్త్రోక్త ంగా పూజలు చేశారు. జమ్మి చెట్టుకు శమీ పూజలు నిర్వహించారు. ప్రతి పనిలో అధికారులు, సిబ్బంది విజయం సాధించాలని..ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్, అధికారులు, సిబ్బంది సుభాష్ చంద్రబోస్, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ, ధరణికుమార్, రోహిత్, సురేష్, సాయిచ రణ్, పుష్ప, కవిత, లక్ష్మీ, అనూష, శాంభవి తదితరులు పాల్గొన్నారు.



సాయుధ దళాల కార్యాలయంలో అయుధాలకు పూజలు నిర్వహిస్తున్న సీపీ శ్వేత

**సంగారెడ్డిలో...**

**సంగారెడ్డి బ్యూరో అక్టోబరు 6, ప్రభాతవార్త:** దసరా పండుగను సంగారెడ్డిజిల్లాలో బుదవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని వివిధ గ్రామాలలో ఉత్సాహబరిత వాతవరణంలో అనందోత్స వాల మద్య పండుగను జరుపుకున్నారు. అన్యాయంపై విజయానికి సూచకగా జరుపుకునే పండుగను తెలుగు సంప్రదాయల ప్రకారం జరుపుకున్నారు. పండుగ సందర్భంగా జంబీచెట్టుకు పూజలు పురోహితులు జరుపగా, ప్రజలు భక్తిశ్రద్ధలతో అలకించడం కనిపించింది. మరికొన్ని గ్రామాలలో గ్రామాంలోని ప్రధాన వీదులలో జాతీయజెం డాలను ఎగురవేశారు. పెద్దలు, యువకులు, పెద్దసంఖ్యలో హాజరై పండుగ వేడుకలలో పాలుపంచుకున్నారు. అనంతరం ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో విజయదశమి వేడుకలు అట్టహసంగా జరిగాయి. అంబేద్కర్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవ్వగా, పట్టణ ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు. రవాణసంహా రణలో భాగంగా రావణసూరుని బోమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా గాయకులు పాటలను ఆలపించారు. పాతబస్టాండ్ సమీపంలోని రామమందిరం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు భక్తి పాటలు పాడు తూ విగ్రహ ఊరేంగిపు కార్యాక్రమంనిర్వహించారు. ఊరేంగిపులో ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గోంటూ భక్తి పాటలు పాడారు.



దసరా ఉత్స వాలలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రావణదహనం చేస్తున్న దృశ్యం

## కన్నుల పండువగా అమ్మవారి శోభాయాత్ర

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** దేవి నవరాత్రోత్స వాల ముగింపు కార్యక్రమాన్ని సిద్దిపేటలో ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని భారత్‌నగర్, కమాన్, నాసర్‌పుర, అంబేద్కర్‌నగర్, హనుమాన్‌నగర్, ప్రశాంత్‌నగర్ తదితర ప్రధాన వీధుల్లో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను నవరాత్రులు ముగించుకోవడంతో నిమజ్జన కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. అందంగా అలకరించిన వాహనాలపైన అమ్మవారిని ఊరేగింపుగా డప్పు చప్పుళ్ళు, బ్యాండు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తరస్తున్నారు. అమ్మవారికి మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో స్వాగతం పలికి భక్తులు మెక్కులు తీర్చుకున్నారు. నిమజ్జన కార్యక్రమం పట్టణంలో కన్నుల పండువగా సాగుతుంది. అర్ధరాత్రి వరకు అమ్మ వారిని ఊరేగింపుగా తీసుకెళ్ళి కోమటి చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. అమ్మవారి నిమజ్జనం సందర్భంగా కోమటి చెరువువద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశారు.

**అంగరంగ వైభవంగా అమ్మవారి శోభాయాత్ర**

కాగా సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ శ్రీ యోగ లింగేశ్వరాలయం వద్ద శ్రీ దేవి శరన్నవరాత్రోత్స వాల సందర్భంగా ఓం శ్రీ అసోసియేషన్ అధ్వర్యంలో 32వ వార్ ్షకోత ్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి శరన్నవరాత్రోత్స వాలు ముగియడంతో గురువారం అంగంరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వ హించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. భారత్‌నగర్ శివాలయం నుంచి డప్పు చప్పుళ్లు, మహిళల దాండియా నృత్యాలు, కోలటాలతో బయలు దేరిన శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగింది. అమ్మవారికి అడుగ డుగున మహిళలు మంగళహారులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కోమటిచెరువులో అమ్మవారిని నిమజ్జనం చేశారు. అలాగే పట్టణంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన పలు దేవి విగ్రహాలను శుక్ర, శని, అదివారల్లో నిమజ్జనం చేయనున్నారు.



అమ్మవారి శోభాయాత్రలో కోలాటం అడుతున్న మహిళలు

## కార్మికుల కష్ట ఫలితమే హుస్నాబాద్‌కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు

### ఎంపి బండి సంజయ్‌కుమార్



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎంపి బండి సంజయ్

**హుస్నాబాద్, అక్టోబర్6, ప్రభాతవార్త :** పారిశుద్య కార్మికుల కష్ట ఫలితంగానే హుస్నాబాద్‌కు స్వచ్ఛసర్వేక్షన్ వచ్చిందని కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో హుస్నాబాద్‌కు బెస్ట్ సిటి ఆఫ్ సిటిజన్స్ ఫీడ్‌బ్యాక్ రెండవ స్థానంలో నిలిచిన సందర్భంగా గురు వారం రోజున కరీంగనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్‌లో హుస్నాబాద్ పారిశుద్య కార్మికులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాలలు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పారిశుద్య కార్మికులు మరింత కష్టపడి దేశానికే ఆదర్శంగా నిలవాలన్నారు. రానున్న రోజుల్లో హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, హుస్నాబాద్ కౌన్సి లర్లు దొడ్డి శ్రీనివాస్, మ్యాదరబోయిన వేణుయాదవ్, కోమటి స్వర్ణలతసత్యనారాయణ, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, నాయకులు సమ్మయ్య, మహేష్కర్, రాజేందర్‌తో పాటు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు శక్తివంచన లేకుండా సేవ చేస్తా మంత్రి : హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గం నా కుటుంబం..నా ఊపిరి ఉన్నంత వరకు నియోజకవర్గ ప్రజలకు శక్తివంచన లేకుండా సేవ చేస్తానని మంత్రి హరీష్‌రావు అన్నారు. రంగధాంపల్లిలో దసరా పండుగ ఉత్స వాలలో పాల్గొని రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే నర్సా పూర్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రావణ దహనం చేశారు. ఈ సందర్భంగా రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. విద్య, వైద్య రంగాలతో పాటు సిద్దిపేటను అన్ని రంగాల్లో ముందుచునానని తెలిపారు. ప్రజలు అశీస్సు లు సీఎం కెసిఅర్ అశీర్వాదంతో సిద్దిపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికే అదర్శంగా నిలుపానని తెలిపారు. జనవరి 1న ఐటి హబ్‌ను ప్రారంభించడం జరుగుతుందని 1500 మందికి ఉద్యోగ ఉపాధి కల్పిస్తామన్నారు. ఈ దసరా అందరి కు టుంబాల్లో వెలుగులు నింపాలని అకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, టిఅర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కడవెర్గు రాజనర్సు, మచ్చ వేణు గోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కనకయ్య, నాగిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల సంక్షేమం కోసమే బిఆర్ఎస్ ఏర్పాటు

### ఎంపిటిసిల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్

**కొండపాక, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలకు అందించడానికే సీఎం కేసీఆర్ బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపిటిసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. గురువారం లకుడారంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రజందరికి సేవ చేయడానికి టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ జాతీయ పార్టీగా మార్పు చేయడం జరిగిందనారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇతర రాష్ట్రాల ప్రజలు చూసి మాకు అలాంటి సీఎం లేకపోవడం వల్లనే అభివృద్ధి, సంక్షేమంలో వెనకబడుతున్నమని వాపోవడన్ని గమనించిన సీఎం కేసీఆర్ పార్టీని విస్తృతపరచడం శుభపరిణామం అన్నారు. సీఎం కేసీఆర్ జాతీయ పార్టీ ఏర్పాటుతో నూతన అధ్యాయని నాంది పలికారని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారం కోసం అడ్డదారులను తొక్కుతు ప్రాంతీయ పార్టీలను అనేక ఇబ్బందుకు గురిచేయడం జరుగుతుందని వివరించారు. దేశ ప్రజలకు సేవ చేయకుండా మతాలు, కులాల ప్రతిపాదికన రాష్ట్రలను, ప్రజలను విడగొడుతూ ప్రజల మధ్య విద్వేషలను రెచ్చగొడుతు పబ్బంగడుపుకుంట్నూరని విమర్శించారు. ఎన్నికలురాగనే అన్ని అబద్ధాలడుతూ, మాయ మాటలు చెపుతూ అవినీతి సోమ్ముతో ఓట్లను కొనుగొలు చేసి అధికారం చేప్టలనే తపన తప్ప బిజెపికి ప్రజల బాగోగులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను కొనుగొలు చేసి ప్రాంతీయ పార్టీలను కూలదోస్తు అధికారమే పరమవదిగా భావిస్తుందన్నారు. ప్రజల కష్టనష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వ సంసలను ప్రైవేటు పరంచేస్తు బడబాబులకు వంతపడుతూ అరాచకపాలన చేస్తుందని బిజెపిపై విరుచుకుపడ్డారు. దేశ ప్రజల భవిశ్యత్ సంక్షోభంలోకి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నెట్టివేస్తున్న సమయంలో సీఎం కేసీఆర్ జాతీయ పార్టీని ఏర్పాటు చేసి దేశ ప్రజలకు భరోసాను కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో సర్పంచ్‌లు బచ్చలి మహిపాల్, తాడేం దశరథం, టిఆర్ఎస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు కంకనాల మల్లేశం, కాన్గుల కర్ణాకర్, దేవి నర్సింలు, దేవి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న దేవి రవీందర్



కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## కొడపాకలో దుర్గామాత శోభాయాత్ర

**-కోలాటం ఆడిన మెదక్ ఎమ్మెల్యే**

**పాపన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొడపాక గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన దుర్గామాత నిమజ్జ శోభాయాత్ర కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి కోలాటం ఆడారు. కార్యక్రమం లో నాయకులు సంగప్ప, బెజగం శంకర్, ఏడుపాయల చైర్మన్ బాలాగౌడ్, పాపన్నపేట సర్పంచ్ గురుమూర్తిగౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉత్సవ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా దసరా వేడుకలు

**-రావణ దహనం.. జమ్మి చెట్టుకు పూజలు.. పాలపిట్ట దర్శనం**



జమ్మి పూజకు ఊరేగింపుగా వెళుతున్న ప్రజలు

**పాపన్నపేట, అక్టోబరు 6,ప్రభాతవార్త:** మండలంలో బుధవారం దసరా పండగను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారు జామునే ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం దాన్యం కొయ్యలను పట్టకుని గ్రామ శివారులో పాలపిట్టను చేసేందుకు తరలి వెళ్లారు. గ్రామ శివారులోని జమ్మి వృక్షాలకు పూజలు నిర్వహించి ఒకరికి ఒకరు జమ్మి ఆకులను ఇచ్చి పుచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని కొత్తపల్లిలో సర్పంచ్ జగన్నాథం ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఎదురుగా రావణదహన కార్యక్రమం యువకులు కేరింతలు కొడుతుంగా నిర్వహించారు.

## గంగమ్మ ఒడికి చేరిన దుర్గమ్మ



దర్గమ్మను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు చికోడ్, కొత్త లింగాయపల్లి, కందిపల్లి, మల్లంపేట, లక్ష్మీనగర్, యూసుఫ్‌పేట, ఎల్లాపూర్ తదితర గ్రామాల్లో నవరాత్రులు నిత్యపూజలందుకున్న దుర్గమ్మను గురువారం గంగమ్మ ఒడికి చేర్చారు. నవరాత్రులు పూజలు నిర్వహించిన భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం వాహనాల్లో దుర్గమ్మ విగ్రహాలను ప్రతిష్టించుకుని భజనలు చేస్తూ, డీజే సౌండ్‌తో ఆటలు ఆడుతూ గ్రామాల శివారులోని చెరువుల్లో నిమజ్జనానికి తరలించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేటలో జోరువాన...

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 6, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణంతో పాటు పలు గ్రామాలలో బుదవారం, గురువారం జోరువాన కురిసింది. కొన్ని రోజులుగా వర్షాలు లేక పంటలు ఎండిపోయాయని, వర్షం కురవడంతో పొలాల్లోకి నీరు చేరిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాలలో వరి పంట కోతకు వచ్చిందని, వర్షం కురవడంతో తాము నష్టపోతామని రైతులు తెలిపారు.

## మునుగోడు ప్రచారానికి తరలిన టిఆర్ఎస్ శ్రేణులు



మునుగోడు ప్రచారానికి బయలుదేరుతున్న ఎంపిపి, నాయకులు

**నిజాంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం ఎంపిపి దేశెట్టి సిద్దరాములు ఆధ్వర్యంలో మునుగోడు ప్రచారానికి తెరాస నాయకులు తరలివెళ్లారు ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ విజయం సాధిస్తుంది, బిజెపి మతతత్వాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఉనికికూడా లేకుండా పోతుందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో భారతీయ రాష్ట్ర సమితి ప్రారంభించారని తెలంగాణలో ఏరకమైన సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయో దేశ ప్రజలకు అందజేయడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని భవిష్యత్తులో సీఎం కేసీఆర్ ప్రధానమంత్రి అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ గౌస్, ఎంపిటీసీ సురేష్, వైన్స్ తిరుమల్‌గౌడ్, రెడ్డిశెట్టి రవీందర్, నైన్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసిన శివాజీ

**శంషాబాద్, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మల్కారం సహకార సంఘం డైరెక్టర్ ఈరే కార్ శివాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని గురువారం కలిసి పుష్పగుచ్ఛని అందజేశారు. విజయ దశమి పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, విద్యాశాఖ మంత్రి ఇంద్రారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దసరా శుభాకాంలు తెలియజేశా రు.వారిని కలిసి వారిలో ఈరేకార్ శివాజీతో పాటు కే.గణేష్,కన్నా, దేవేందర్, భాన్, టిల్లు, మల్లేష్, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనసూయ

**నర్సాపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** విజయదశమిని పురస్కరించుకుని గురువారం నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుబాకాంక్షలు తెలిపారు .కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ జ్ఞానేశ్వర్, రవూఫ్ సాగర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అనసూయ

# బిఆర్ఎస్‌గా నామకరణంతో...
# రామాయంపేటలో టీఆర్ఎస్ నాయకుల సంబరాలు

**రామాయంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రసమితి పేరును భారతీయ రాష్ట్ర సమితిగా సిఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం పట్టణంలోని మెదక్ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో దేశంలోని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో సిఎం కేసీఆర్ భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షడు గజవాడ నాగరాజు, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, ఎంపిపి బిక్షపతి, మాజీ సర్పంచ్ పాతూరి ప్రభావతి కిరణ్, నాయకులు మర్కు దత్తు సగర, చింతల రాములు, ఎస్.కె.అహ్మద్, ప్రేమ్‌సాగర్, నరేందర్ రెడ్డి, మాల్యాల కిషన్, పాతూరి సిద్దరాములు, మెట్టు సిద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేట మండలంలో...**

**నిజాంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త :**
విజయదశమి రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రకటిస్తున్న నేపథ్యంలో నిజాంపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకనఆలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ దేనని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో భారత రాష్ట్ర సమితి పార్టీని ప్రవేశపెట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో భారతదేశ ప్రధానిగా కేసీఆర్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బిజ్జ సంపత్, గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మినరసింహులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:**
సిఎం కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా ప్రకటించడం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనసూయఅశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి బాణా సంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, బిక్షపతి, మార్కెట్ కమిటీ డైరక్టర్ జ్ఞానేశ్వర్, సాగర్,సర్పంచ్ ఉప్పలపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేటలో సంబరాలు చేసుకుంటున్న టీఆర్ఎస్ శ్రేణులు



నిజాంపేటలో బాణాసంబా కాల్చి సంబరాలు నిర్వహిస్తున్న తెరాస శ్రేణులు

## కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

**-పార్టీలోకి ఆహ్వానించిన కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి**

**దౌల్తాబాద్,అక్టోబర్ 6,ప్రభాతవార్త:**
వికారాబాద్‌జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని గోకఫస్లవాద్ గ్రామానికి చెందిన కాం గ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ టిఆర్ఎస్ పార్టీలో చేరారు.టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సుమారు 50 మంది వర కు పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు బెల్లం విజయబాబు,బెల్లం వెంకటప్ప, బొడ్డు శ్రీనివాస్, బెల్లం భీమప్ప, నేకనీ రాములు,నేకనీ చంద్రప్ప, వినోద్, జంగం అంజప్ప, శ్యాంసుందర్, మున్నా, కృష్ణ పలువురు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రమోద్‌రావు, మాజీ జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ కోట్ల మహిపాల్,ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు,మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నరోత్తంరెడ్డి పాల్గొన్నారు.

## ద్యావరి నరేందర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**పెద్దేముల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ప్రముఖ సిని గేయ రచయిత, పెద్దేముల్ జడ్‌పిహెచ్ఎస్‌లో ఆంగ్ల ఉపాధ్యాయు డుగా పనిచేస్తున్న ద్యావరి నరేందర్‌రెడ్డిని తాండూరు ఎమ్మె ల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల రొడ్డు ప్రమాదానికి గురై కొలుకుంటున్న విషయము తెలుసుకొని బుదవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి జన్మదినోత్సావానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్.నారాయన్‌రెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుక్మాపూర్ మాజీ సర్పంచ్ రమేష్, జమాల్‌ఖాన్, మధుసుధన్‌రెడ్డి, రాజురెడ్డి,కొమ్ము లాల్‌రెడ్డి, మంబాపూర్ సర్పంచ్ ఆర్,శ్రావన్ ఉన్నారు.

## కొడంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సంబరాలు

**కొడంగల్,అక్టోబర్ 6ప్రభాతవార్త**

కొడంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ అవిర్భావ సంబరాలను ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.బుధవారం ఉద యం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌రావుయాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డిల ఆధ్వ ర్యంలో నాయకులు వేడుకలను జరుపుకున్నారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యకర్తలు,నాయకులు బాణసంచా కాలుస్తు సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 14 సంవత్సరాల సుధీర్ఘ పోరాటంతో తెలంగాణాను సాధించిన సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తు బంగారు తెలంగాణాకు బాట వేసి ప్రస్తుతం దేశ రాజకీయా ల్లో రాణించాలన్నారు.రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్ సార థ్యంలో దేశంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,సర్పంచ్‌లు సయ్యద్ అంజద్,వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,మండల కోఆప్షన్ సభ్యులు ముక్తార్‌లతో పాటు నాయకులు దత్తురెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, బాకారం అరుణ్,నవాజోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర దుకాణంలోకి చేరిన వరదనీరు

**-రూ.30 వేల ఆస్తి నష్టం**

**కొడంగల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

మండలంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని ఓ బట్టల దుకాణంలోకి వరదనీరు చేరుకొని అమ్మకానికి ఉంచిన కొత్త బట్టలు తడిసిపోవడంతో తీరని నష్టం వాటిల్లిందని దుకాణం యజమాని శంకర్ వాపోయాడు.బాధితుడు తెలిపిన వివరాలు మేరకు.. పట్ట ణంలోని ప్రధాన రోడ్డుపై శంకర్ బట్టల దుకాణాన్ని నదు పుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో అల్ప పీడన ద్రోణి ప్రభావంతో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి బట్టల దుకాణంలోకి వరదనీరు చేరుకోవడం తో సుమారు రూ.30వేల విలువ చేసే బట్టలు తడిసిపోయి నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బట్ట ల దుకాణం యజమాని శంకర్ కోరారు.

## ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 06,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుదవారంతో ముగిశాయి. ఇందులో భాగంగా గురువారం అమ్మవారి నిమజ్జన కార్యక్ర మాలు నిర్వహించారు. మండలంలోని గాలిగూడ, పెద్ద ఎల్కిచర్ల, వీరన్నపేట, చేగిరెడ్డి ఘనాపూర్, చౌదరిగూడ, తుమ్మలపల్లి, తదితర గ్రామాల్లో అమ్మవారి నిమజ్జన కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు కొలాటాలు వేస్తు సందడి చేశారు. మహిళలు బతకమ్మలు వేస్తు అందరిని ఆకట్టుకున్నారు.

## ఘాన్సిమియాగూడ అమ్మవారి చీర రూ.22,500

**శంషాబాద్ అక్టోబర్ 6,ప్రభాతవార్త :**

ఘాన్సి మియాగూడ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాని నవరాత్రులు పూజలు అందుకున్న అనంతరం అమ్మవారి చీరలను వేలం వేశారు. చీరలు ఆలయ కమిటీ చైర్మెన్ గుగ్గిళ్ల రామనాథ ముదిరాజ్ రూ.22,500 ఖరీదు చేశారు. అమ్మవారి చీరె కోసం వేలంపాట నిర్వహించగా చివరికి రామనాథం కైవసం చేసుకున్నారు. అనంతరం పూజరులు శ్రీశైలం, మల్లిఖార్జున్,జూనియర్ అసిస్టెంట్ మహిపాల్ యాదవ్,గ్రామపంచాయతీ సభ్యులు నరేష్ ముదిరాజ్,దేపల్లె సుజాత,మల్లేష్ గౌడ్,సుమలత,శ్రీనివాస్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు జిల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు

**పూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** మూడు రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు పూడూరు మండలం పరిధిలోని కద్మూరు గ్రామం వద్ద ఈసీ నది (పెద్దవాగు) పొంగి పొర్లింది.బుధవారం రాత్రి ఎగువన మండలం పరిధిలోని మంచన్‌పల్లి,కంకల్,మరియాపూర్,మాటుగూడ, పూడు గుర్తి,కద్మూరు, చింతల్‌పల్లి,నిజాంపేట్ మేడిపల్లి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ఈసీనది (పెద్దవాగు)లో గురు వారం ఉదయం ఒక్కసారిగా నీటి ఉధృతి పెరిగింది.దీంతో కద్మూరు గ్రామ సమీపంనుండి ప్రవహించే ఈనది (పెద్దవాగు)పై వంతెన లేకపోవడంతో వరద ఉధృతికి ఈ ప్రాంతం గుండా ప్రయాణించేవారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది,అదేవిదంగా మండలంలోని మన్నెగూడ, పూడూ రు,సోమన్‌గుర్తి, రాకంచెర్ల, దేవనోనిగూడ,కెరవెల్లి,సిరిగాయ పల్లి,పెద్ద ఉమ్మెంతాల్, మేడిపల్లి కలాన్, కుత్బుల్లాపూర్ మేడికొండ, చెన్‌గోముల్, అంగడిచిట్టంపల్లి, బాకాపూర్, తదితర గ్రామాల్లో ఓ మోస్తరుగా కురిసిన వర్షానికి సాకెరోనివాగు, బెండ్లవాగు, మోగిళ్లవాగు, ఒంపుఒడ్క, మామిళ్ల ఒడ్క తదితర వాగులు,వంకలు పొంగి పొర్లాయి.ఆకాశం మేఘావృతమై ఉంది.

**బొంరాస్‌పేట్ మండలంలో**

**బొంరాస్‌పేట్,అక్టోబర్6,ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో భారీవర్షాలు కురుస్తున్నాయి.భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు,పలుగ్రామాల్లో ఇళ్లలోకి వర్షాపు నీరు చేరాయి.మండల పరిధిలోని తుంకిమెట్ల అనుబంధంగా ఉన్న బంగారుపల్లె(మా లేకాడిబావి) నుండి తుంకిమెట్లకు చేరువు అలుగు పారడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అలుగు పారుతున్న ప్రతిసారి కూడా అక్కడి ప్రజలకు తీవ్రిబ్బందులు ఏర్పాడుతున్నాయి.అత్యవసర సమయంలో ఆసుపత్రులకు వెళ్ళేందు కు,పిల్లలు పాఠశాలలకు వెళ్ళడానికి చాలా ఇబ్బందులు ఎదు ర్కోంటున్నారు.ఈ సమస్య చాలా రోజుల నుండి ఇలాగే ఉందని అధికారులు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు విన్నవించిన ఫలితం లేదని అక్కడి ప్రజలు తమ అవేదనను వ్యక్తం చేశారు.బురాన్‌పూర్ నుండి మదన్‌పల్లికి వెళ్ళే రహదారి గత వర్షాలకు కోతకు గురికావడంతో వెంటనే స్పందించిన ప్రజ ప్రతినిధులు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మట్టిపోసి తాత్కలికంగా రాకపోకలకు ఇబ్బందులులేకుండా చేశారు.తుంకిమెట్ల నుండి బొంరాస్‌పేట్ మండల కేంద్రంకు వెళ్లే రహదారి బొంరాస్‌పేట్ పెద్ద చెరువు అలుగునీరు తీవ్ర స్థాయిలోపారడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పాడింది. అలా గే మెట్లకుంట నుండి బుర్రితాండ రహదారి మధ్యలో ఉన్న ఎల్లమ్మ వాగు మెట్లకుంట చెరువు అలుగుపారడంతో వంతేనపై నుండి ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందిగా మా రింది.కాకరవాణి ప్రాజెక్టు అలుగుపారడంతో ఏర్పుమళ్ళ గ్రామం నుండి కాకరవాణితాండకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పాడ్డాయి. మహంతిపూర్ నుండి ప్రజలు మండల కేంద్రం కు రావడానికి ఇబ్బందిగా మారింది,గ్రామం నుండి బయట కువెళ్లెందుకు అవకాశంలేకుండా మండల కేంద్రంవైపు కాకర వాణి తీవ్రరూపంలో ప్రవహించడం తాండూర్ వెళ్ళెందుకు వీలులేకుండా మరొక్కవాగు ప్రవహించడంతో మహంతిపూర్ ప్రజలు రాకపోకలకు తీవ్రిబ్బందులను ఎదుర్కోంటున్నారు. గ్రామానికి ఒక వంతేనను నిర్మించాలని సర్పంచ్, గ్రామప్రజలు అనేకసార్లు మండల సర్వసభ్య సమావేశంలో,అధికారులకు విన్నవించిన ఫలితంలేదని గ్రామప్రజలు అన్నారు. బుధవారం రాత్రి నుండి కురుస్తున్న భారీవర్షాలకు రైతులు వేసిన వేరుశనగ నేలలు కోతకు గురికావడంతో వేరు శనగ విత్తనాలు నీటిలో కొట్టుకుపోయాయి

**పెద్దేముల్ మండలంలో...**

**పెద్దేముల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** బుదవారం రాత్రి నుం చి కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేముల్ మండలం గాజీపూర్ వాగు ఉదృతంగా ప్రవహిస్తోంది. ఫలితంగా రాకపోకలు నిలి చిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు గాజీపూర్ వాగుపై వంతెన నిర్మా ణం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఫలితం లేకపో యింది. ప్రతి సారి వర్షం పడిందంటే చాలు గాజీపూర్ వాగు వంతెనపై ప్రవహిస్తు రాకపోకలకు అంతరాయం ఏర్పడటం తో ఆయా గ్రామాల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు.ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, సంబందిత అధి.కారులు స్పందించి నూతనంగా నిర్మించిన వంతెనను వాడుక లోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**తాండూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త :** విద్యుత్ స్తంబానికి ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన గురువారం తాండూరు రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలు గులోకి వచ్చింది. ఇందకు సంబంధించి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. కర్ణాటక రాష్ట్రం కుంచారం తాలుకా, పోసారం గ్రామానికి చెందిన జెన్నారం అంజప్ప(26) లేబర్‌గా పనిచేస్తుంటాడు. గత రెండేళ్ల క్రితం భార్య, పిల్లలతో కలిసి తాండూరుకు వలసవ చ్చాడు. తాండూరు పట్టణంలోని మల్‌రెడ్డిపల్లిలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుం టూ జీవనం సాగిస్తున్నారు. గత శనివారం ఊరికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపో యాడు. గురువారం ఉదయం తాండూరు నుంచి నారాయణపూర్ వెళ్లే రైల్వే మార్గంలో ఓ విద్యుత్ స్తంబానికి తను వేసుకున్న షర్టుతో ఉరేసుకొని కనిపించాడు. గమనించిన స్థాని కులు రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిం చారు. మృతుని వివరాలను తెలుసుకొని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అయితే, అంజిలప్ప ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



జహీరాబాద్‌లో దసరా వేడుకల్లో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యేలు

## ఘనంగా దసరా వేడుకలు..పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే

**జహీరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** విజయదశమి వేడకలను బుధవారం పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి పట్టణంలోని భవాని మాత ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టణ శివారులోని జమ్మి వృక్షాలకు పూజలు నిర్వహించి జమ్మి ఆకులను ఒకిరికి ఒకరు ఇచ్చిపుచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని శివాలయం వద్ద ఆర్యవైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు పాల్గొన్నారు. రావణ కాష్టం చేసి ఉత్సవాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, మంకాల్ సుభాష్, నాయకులు, ప్రజాప్రతినిదులు కల్వ చంద్రశేఖర్, షేఖ్ ఫరీద్, సయ్యద్ మోహియోద్దిన్,నామ రవికిరణ్, రాములు నేత, మోతిరామ్,యూనిస్ తదితరులు పాల్గొనగా పోలీసుటు గట్టి బందోబస్తును నిర్వహించారు.

**ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ...**

దసరాపర్వదినాన్ని పురష్కరించుకుని బుధవారం, గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ప్రజలు తాడికి అధికమైంది. దసరా శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు చెంతకు చేరుకుని జమ్మి ఆకులు అందిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## కంగ్టిలో ఘనంగా దుర్గాభవాని అమ్మవారి నిమజ్జనం

**వేలంపాటలో రూ. 45,100 ప్రసాదాన్ని దక్కించుకున్న అంజన్న**



కంగ్టిలో దుర్గాభవాని అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

**కంగ్టి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** కంగ్టి గ్రామంలోని నవరాత్రి వేడుకల్లో భాగంగా దుర్గాభవాని అమ్మవారిని గురువారం చివరిరోజు కావడంతో అమ్మవారిని ఊరేగింపుగా, డప్పుచప్పులతో విధులగుండ అందరికి దర్శన మిస్తూ భక్తులందరూ ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల నుండి వివిధ అలకంరణాలతో ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గాభవాని అమ్మవారిని నేడు నిమజ్జనం కార్యక్రమాన్ని కంగ్టి భక్తులు ఘనంగా నిర్వహించారు. కంగ్టి గ్రామానికి చెందిన అమ్మవారి మహాప్రసాదాన్ని బర్దీపూర్ అంజన్న 45 వేల 100 రూపాయల వేలం పాటలో ఆయన కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అమ్మవారి మహాప్రసాదం దక్కడం ఎంతో అదృష్టమని, కోరిన కోరికలను తీర్చాలని, గ్రామ ప్రజలందరూ చల్లంగా చూడాలని, మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలు ఎదగాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ప్రకాష్‌గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు చెప్పిన శంషాబాద్ నాయకులు

**శంషాబాద్ అక్టోబర్ 6,ప్రభాతవార్త :**

విజయదశమి పర్వదినం సందర్భంగా శంషాబాద్ మండలం,మున్సిపల్ నాయకులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇంటికి వెళ్లి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి, మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి నీరటి తన్వీరాజు,మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు వెళ్లి శుభాకాంక్షతుల తెలియ జేశారు.ప్రకాష్ గౌడ్‌ను కలిసిన వారిలో మండల టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మోహన్ రావు,పార్టీ నాయకులు వట్టెల సతీష్ యాదవ్,దేవరకొండ రమేష్ యాదవ్, కొత్త మాధవి యాదగిరిరెడ్డి, చెన్నం అశోక్, జిట్టె సిద్దులు, పారేపల్లి శ్రీనివాస్,పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్,మేకల వెంకటేష్ ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు దసరా పండుగ శుభాకాంక్షాలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** మండలంలోని పలువురు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిని ఆయన నివాసంలో గురు వారం కలిసి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేను కలిసి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపిన వారిలో కొర్రెముల గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, ఉప సర్పంచ్ కందుల రాజు, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు డి. బిక్షపతి గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, అవుశాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు డొంకెని శంకర్ గౌడ్, వార్డు సభ్యులు కే. వీరేశం, బొడిగే శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కొట్టి గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు కందుల కుమార్ ముదిరాజ్, పాలడుగు సందీప్ రెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యేను కలిసి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు.

## తండ్రి చితికి కొరివి పెట్టిన కూతురు



తండ్రికి కోరివి పెట్టిన కూతురు అవంతిక

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాలిపేట గ్రామానికి చెందిన నర్ర మల్లేషం(28) కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం మృతి చెందాడు. అతడికి భార్య వినోద, కూతురు అవంతిక ఉన్నారు. కుమారులు ఎవరూ లేకపోవడంతో కూతురే తండ్రి చితికి నిప్పుపెట్టింది. కనీసం దహన సంస్కారాలు చేయడానికి డబ్బులు లేక పోవడంతో విత్రులు, గ్రామస్థులు కలిసి చందాలు వేసుకోని నిర్వహించారు. ఉండటానికి ఇల్లు కూడాలేదని, ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి రోడ్డున పడ్డామని భార్య, కూతురులు బోరున విలపించారు. ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## యువకుడి ఆత్మహత్య

**పాపన్నపేట, అక్టోబరు 6, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొత్త లింగాయిపల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన గౌరీ సాయిలు(37) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రులకు వెళ్లిన ప్రయోజనం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 2వ తారీఖున ఇంట్లో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి సోదరి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.


నల్ల పోచమ్మకు ఇత్తడి పలకాలను అమర్చిన దృశ్యం

## బోరంచ పోచమ్మకు ద్వార పలకాల బహూకరణ

**మనూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామాల్లో భక్తులచే నిత్యపూజలందుకుంటూ కింగు బంగారంగా విరాజిల్లుతున్న నల్ల పోచమ్మ ఆలయ గర్భగుడికి ద్వార పలకాలను బహుకరించారు. తాడ్‌మనూర్, అక్సాన్‌పల్లి గ్రామాలకు చెందిన రవి, క్రిష్ణ, శ్రీనివాస్, గణపతి, కిరణ్, నర్సింలు, చందులు తమ వంతుగా ఆలయ గర్భాలయానికి ఇత్తడి పూతతో తయరు చేసిన ద్వార పలకాలను బహుకరించగా ఆలయ అర్చకులు దసరా పర్వదినం రజున పలకాలను అమర్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలకాలను బహుకరించిన దాతలకు ఆలయ కమిటి బాధ్యులు, గ్రామస్థులు అభినందించారు.

## దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి నిమజ్జనం
### అమ్మవారి చీరను రూ. లక్ష 3 వేలకు కైవసం


అమ్మవారి చీరను కైవసం చేసుకున్న రాజు, సూర్యప్రభ దంపతులు

**రామచంద్రాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణం మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి నిమజ్జన కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి తొమ్మిది రోజులు ధరించిన చీర వేలంపాటలో ఎన్నడూ లేని విధంగా లక్ష 3 వేల రూపాయలకు రాజు, సూర్యప్రభ దంపతులు దక్కించుకున్నారు. సిల్వర్ కాయిన్ లక్కీగాలో మౌనిక దక్కించుకున్నారు. నోట్ల దండ వేలంపాటలో శ్రీనివాస్, శ్రీలత దపంతులు 25 వేలకు దక్కించుకున్నారు. నోట్ల దండ వేలంపాటలో శ్రీనివాస్, శ్రీలత దంపతులు 25 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేసిన అందరికీ యూత్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## రామంచద్రాపురంలో ఘనంగా దసరా వేడుకలు


రావణదహనకాండా నిర్వహిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** విజయదశమి సందర్భంగా రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్‌నగర్ కాలనీ మందుముల ఐదు గుడిలా పోచమ్మ ఆలయం వద్దకు స్థానిక గ్రామ పెద్దలు, స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అమ్మవారిని దర్శించుకుని జమ్మిపూజ చేశారు. అనంతరం మందుముల శ్రీని వాస్ నగర్ కాలనీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించే సండే మార్కెట్ బాలవిహార్ పార్క్‌లో శమీపూజ కార్య క్రమం కోసం ర్యాలీగా బయలుదేరి పూజ జరిపి కార్పొరేటర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన రావణదహనకాండ కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలతో కలిసి కాసేపు బతుకమ్మఆడారు. ఫోటో రైటప్ ఎస్ఆర్‌డి 10:స్వీట్లు పంచుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్ ఏర్పాటు పట్ల పార్టీ శ్రేణుల హర్షం


స్వీట్లు పంచుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి 6,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సమితిని, భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడంపట్ల సంగారెడ్డిజిల్లా టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బుదవారం టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుతూ ఉత్సాహలు జరుపుకున్నారు. కెసిఆర్ కొత్తపార్టీ పేరు ప్రకటించగానే నాయకులు, కార్యాకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కెసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు.సంగారెడ్డిలోని ఐబి వద్ద ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పార్టీనాయకులు, కార్యాకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు పెద్ద ఏత్తున నినాదాలు చేస్తూ, టపాసులు, కాల్చారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బొంగులరవి, విజేందర్‌రెడ్డి, నర్సింలు, జలెందర్.శ్రీహరి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కాంత్రికిరణ్

**సంగారెడ్డి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ మన నియోజకవర్గానికి ప్రత్యేక చొరవ తీసుకోవడం వలన త్వరితగతిన అభివృద్ధి పనులు వేగంగ జరుగుతున్నాయని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం తన స్వగ్రామమైన పోతుల బొగుడలో గ్రామస్థులతో కలిసి దసరా వేడుకలు జరుపుకొని ప్రజలతో అలయ్‌బలయ్ తీసుకున్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాం పు కార్యాల యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో విజయదశమి సందర్భంగా అలయ్‌బలయ్ తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేతులమీదుగా విజయదశమి రోజున ఆవిర్భావించిన బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ దేశమంతా విజయదంక మోగిస్తుందని గర్వంగా అన్నారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించినందున మునిపల్లి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివశంకర్ పాటిల్, మండల యువత అధ్యక్షులు ఆనంద్‌రావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న శివశంకర్ పాటిల్, ఆనంద్‌రావు


దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


పాశమైలారంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్


జోగిపేటలో షమీపూజ చేస్తున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్‌పాండురంగారెడ్డి

# సంగారెడ్డిలో ఘనంగా దసరా వేడుకలు

**పటాన్‌చెరువు, అక్టోబరు 6, ప్రభాతవార్త:** పటాన్‌చెరువు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో దసరా ఉత్సవాలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పటాన్‌చెరువులోని జిహెచ్‌ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ వద్ద నిర్వహించిన ఉత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని శమీ పూజలు చేపట్టారు. మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణా సురుడి దహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉత్సాహ పర్చారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ వి భూపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పాశమైలారంలో దసరా వేడుకలు...

మండలంలోని పాశమైలారం గ్రామంలో దసరా పండగ వేడుకలు ఎంపిటిసి సభ్యులు సరిత సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. రావణ కాష్టం కార్యక్రమంలో ఆనందోత్సవాల మధ్య కేరిఒతలు వేస్తూ ఘనంగా జరుపుకున్నారు. ఇస్నాపూర్‌లో తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాటాశ్రీనివాస్‌గౌడ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు గడ్డం శ్రీశైలం,రాధాక్రిష్ణ, శ్రీనివాస రెడ్డి, మాధవరెడ్డి, శ్రీశైలం, చంద్రయ్య, వెంకట్ గౌడ్, యాదగిరి, శోభాకృష్ణారెడ్డి,చిన్న మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

### జోగిపేటలో..

**జోగిపేట,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** జోగిపేటలో దసరా పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బుధవారం నాడు దసరా పండగను పరసర్కంచిచుకుని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో షమీ పూజ నిర్వహించారు. పట్టణానికి చెందిన పురోహితులు క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన జంబీచెట్టుకు షమీపూజ నిర్వహించి దసరా ఉత్సవాలను ప్రారంభించారు. అంనతరం పట్టణంలోని జోగినాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, పట్టణానికి చెందిన యువతీయువకులు నూతన వస్త్రాలను ధరించి జంబీ కొట్టడానికి వచ్చారు. షమీ పూజ అనంతరం జోగినాథస్వామి ఆలయంలోతాపాటు పలు ఆలయాలను, జోగినాథ చౌరస్తా, క్లాకటవర్‌ల వద్ద ఏర్పాటు చేసిన దుర్గాభవాని మాత విగ్రహాలను దర్శించుకున్నారు. అనంతరం తమతమ ఇండ్లలో తల్లితండ్రుల ఆశీర్వాదం తీసుకున్న అనంతరం రాత్రివేళ స్నేహితులు, సన్నిహితులు, నాయకులను కలిసి దసరా శుభాకాంక్షలను తెలుపుకున్నారు. కాగా, దసరా సందర్భంగా జోగినాథస్వామి ఆయలంలో పూజలు నిర్వహించేందుకు వచ్చినవారికోసం ఆలయ కమిటి తరఫున పాయసాన్ని అందచేశారు. ఇకపోతే గురువారంనాడు అందోలు టిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అందుబాటులో ఉండటంతో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు వచ్చి ఆయనను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. జోగిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు సంగారెడ్డిలో మాజీ డిప్యూటి సిఎం దామోదర్ రాజనర్సింహను కలిసి, ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.


న్యాల్‌కల్‌లో కళాశాల ఆవరణలో శమీ వృక్షానికి పూజలు చేస్తున్న దృశ్యం

### న్యాల్‌కల్‌లో..

**న్యాల్‌కల్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం దసరా పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల నుంచి వలస వెళ్లిన వారందరు గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో పూజా కార్యక్రమాలు ముగించుకుని సాయంత్రం వేళ గ్రామస్థులు సమూహికంగా గ్రామ శివారులోని శమీ వృక్షాల వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి శమీ ఆకులను ఒకరికి ఒకరు అందించుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని హద్నూర్ గ్రామంలోని పోలీసు ఠాణాలో రూరల్ సిఐ భరత్‌కుమార్, ఎస్ఐ వినయ్‌కుమార్‌లు తమ సిబ్బందితో కలిసి వేద బ్రాహ్మణులు మంత్రలు వల్లిస్తుండగా ఆయుధ పూజలు నిర్వహించారు.

**న్యాల్‌కల్‌లో అమ్మవారి ఉరేగింపు...** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో నవరాత్రులు పూజలు అందుకున్న భవాని మాతను దసరాకు ముందు రోజు అందంగా అలంకరించిన వాహనాల్లో ప్రతిష్ఠించుకుని గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగుతూ భక్తులు దర్శనం చేసుకున్నారు. వచ్చే పూర్ణిమ పర్వదినాన మరో మారు అమ్మవారికి వాహనంలో కూర్చుబెట్టుకుని భజనలు చేస్తూ గ్రామంలో ఊరేగించడం ఆనవాయితీగా వస్తోందని పురహితులు, గ్రామస్థులు పేర్కొన్నారు.

### మనూర్‌లో..

**మనూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దసరా పర్వదినాన్ని బుధవారం ప్రజలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో నూతన వస్త్రాలు ధరించిన ప్రజలు సాయంత్ర వేళ భజా భజంత్రీలతో గ్రామ శివారులోని జమ్మి వృక్షం వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జమ్మిఆకులను ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### నాగల్‌గిద్దలో..

**నాగల్‌గిద్ద, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం విజయ దశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు కొత్త బట్టలు వేసుకుని గ్రామస్థులందరూ సామూహికంగా గ్రామాల శివారులోని జమ్మి చెట్టు వద్దకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఒకరికి ఒకరు జమ్మి ఆకులు అందించుకుంటూ దసర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### అమీన్‌పూర్‌లో...

**అమీన్‌పూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్వర్యంలో దసరా సందర్భంగా మున్సిపల్ పరిధిలోని చెరుకుకట్ట, బీరంగూడ గుట్టపైన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, డిఎస్పీ భీమ్‌రెడ్డిలు హజరైయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన షమీపూజ, రావణ దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించే విజయదశమి వేడుకలను మున్సిపల్ పరిధిలోని ప్రజలందరి సమక్షంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయ కమిటి చైర్మన్ తులసిరెడ్డి, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### నారాయణఖేడ్‌లో..

**నారాయణఖేడ్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దసరా పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి స్వగ్రామమైన ఖానాపూర్(కె) లో ,మాజీ ఎంపీ సురేష్‌శెట్కార్ నారాయణఖేడ్‌లో , డాక్టరు పి.సంజీవరెడ్డి టీపీసీసీ సభ్యులు నారాయణఖేడ్‌లో ఘనంగా దసరా పండుగ వేడుకలు జరుపుకున్నారు. దసరా పండుగ సందర్భంగా చిన్నలు పెద్దలు నూతన వస్త్రాలు ధరించి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గురువారం నారాయణఖేడ్‌కు ఆయా నాయకుల వద్దకు నియోజకవర్గ ప్రజలు వచ్చి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


హద్నూర్ పోలీసు స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న సిఐ, ఎస్ఐలు


ముక్తాపూర్‌లో శిలంగం వెళుతున్న గ్రామస్థుల దృశ్యం


ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


శమీ వృక్షానికి పూజలు చేస్తున్న దృశ్యం

### అంబేద్కర్ జెండాను అవమానించిన..
# దుండగులను వెంటనే శిక్షించాలి


సమావేశంలో మాట్లాడుతున్న రహీమ్ పండరీలు


మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం

**నారాయణఖేడ్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజక వర్గంలోని కంగ్టి మండలం ఎన్కెమూరి గ్రామంలో గురువారం అగ్రకులానికి చెందిన కొందరు దుండగులు అంబేద్కర్ జెండాను అవమానపర్చిన దుండగులను వెంటనే శిక్షించాలని అంబేద్కర్ పూలే సేవా సమితి అధ్యక్షులు రహీం, ప్రధాన కార్యదర్శి వై.పండరీలు డిమాండ్ చేశారు.గురువారం నారాయణఖేడ్‌లోని పూలే సేవా సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేదవి మహనీయులు డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ జెండాను అవమానించడం సిగ్గు చేటన్నారు. అంబేద్కర్ జెండాను అవమానించిన దుండగులను వెంటనే శిక్షించాలని అంబేద్కర్ పూలే సేవా సమితి డిమాండ్ చేసింది. గ్రామంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీసు పికెట్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ పూలే సేవా సమితి నాయకులు బైండ్ల కృష్ణ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

### కంగ్టిలో..

**కంగ్టి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఎన్కెమూరి గ్రామంలో దసరా పండు గ రోజున అగ్రకులానికి చెందిన కొందరు దుండగులు అంబేద్కర్ ఫో టోతో ఉన్న జెండాను తొలగించి కింద పడేసి అవమానించిన ఘటన గురువారం గ్రామాన్ని సందర్శించిన కెవిపిఎస్ దళిత సామాజిక ప్రజా సంఘాల గ్రామాల నుంచి భారీ ఎత్తున తరలి వచ్చిన ఆందోళనకు దిగారు. యువకులు అంబేద్కర్ అభిమానులు ఈ సందర్భంగా కులవి వక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతి మెల మాణిక్యం మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడు అని అట్టడుగు వర్గాల కోసం దేశం కోసం త్యాగం చేసిన గొప్ప మహనీయులు అంబేద్కర్ అని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే గురువుగా స్వీకరించారని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు అనేక హక్కులు కల్పించాలని మహిళల కోసం తన న్యాయ శాఖమంత్రి పదవిని త్యాగం చేశారని అన్నారు. అటువంటి మహ నీయులు భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానించడం దుర్గార్గమైన చర్య అని అన్నారు. గత 25 సంవత్సరాల క్రిందటి నుండే గ్రామస్థులందరి సహకారంతోనే అంబేద్కర్ జెండాను ఏర్పాటుచేశారని, కానీ ఇప్పుడు ఏమి ఇబ్బంది వచ్చిందని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వాళ్ల రాజ్యాంగ వ్యతి రేకులని, దేశద్రోహులే అన్నారు. అంబేద్కర్ జెండాను అవమానించిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, కెవిపిఎస్ డిమాండ్ చేశారు.

### సీఐ వెంకటేశ్వర్లు హామితో ఆందోళన విరమణ

సీఐ వెంకటేశ్వర్లు చర్చలు జరుపగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమో దు చేస్తామని, వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, సిపిఎం ఏరియా కన్వీనర్ చిరంజీవి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాన్సిరాం, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు మోసప్ప, ప్రవీణ్ దాస్, గాజులపాడు సంతోష్, బిఎస్పీ నాయకులు అలిగే జీవ న్, జీవన్, తుకారం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఏర్పాటు చారిత్రాత్మకం : వంటేరు ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):** దేశంలో రాజకీయ శూన్యత, అస్థిరత నెలకొందని, అందుకే బిఆర్ఎస్ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం వర్గల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపిపై దేశ ప్రజల ఆశలు సన్నగిల్లిపోయాయని, సిఎం కెసిఆర్ నాయకత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జాతీయ పార్టీలు విఫలమైనందునే ఆయా రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల ఆకాంక్ష మేరకు సిఎం కెసిఆర్ కేంద్రంలో చక్రం తిప్పబోతుండగా ఆ ఘనత తెలంగాణ ప్రజలకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల పార్టీ బాధ్యులు వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోషవెంకటేష్, ఎపిటసిల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, నేతలు మెట్టయ్యగుప్త, దుర్గాప్రసాద్, గుంటుకు రాజు, మహిపాల్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, భరత్‌సింహారెడ్డి, స్వామి, శ్రీనివాస్‌గుప్త, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.


వర్గల్‌లో మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

## గీతమ్ స్కాలర్ రవికి పీహెచ్‌డి

**పటాన్‌చెరువు, అక్టోబరు 6, ప్రభాతవార్త:** అల్ఫా–అమినోఫాస్ఫోనేట్‌ల తయారీకి సరళమైన పర్యావరణ హిత నూతన పద్ధతి అభివృద్ధి, దాని చర్యలపై అధ్యయనం అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రవి నాచుకు డాక్టరేట్ వరించిం దని పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం వెంకట నారాయణ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రవి నాచు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పటాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె నగేష్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సురేంద్రబాబు, ఎంఎస్, ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపకులు పేర్కొన్నారు.

## ఎంపిటిసిల ఫోరం అధ్యక్షునికి సన్మానం

**హత్నూర అక్టోబరు 6,ప్రభాతవార్త:** హత్నూర మండలం ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు టి.రాజెందర్‌ను ప్రాదేశిక నియోజకవర్గంలోని ప్రజలు గురువారం ఆయన కలిసి విజయదశమి సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు,శాలువకప్పి సన్మానించారు. తమ పరిధిలోని గ్రామాల అబివృద్దికి కృషిచేయాలని వారు కోరారు.

## బ్యాతోల్ ఘటనపై కేసు నమోదు : డీఎస్పీ

**సంగారెడ్డి బ్యూరో అక్టోబరు 6,ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా బ్యాతోల్ గ్రామంలో ఒక వర్గం ప్రార్థన స్థలంపై జెండాఏర్పాటు చేయడంపట్ల స్థానికంగా స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. దీనిపై పోలీసులు వాచరణ చేపట్టారు. బుదవారం జరిగిన ఈసం ఘటనకు సంబందించి దానికి సంబంధించిన వారు పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు వచ్చిందని దీనిపై కెసు నమోదు చేశామని సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రరెడ్డి తెలిపారు. పూర్తి విచారణ అనంతరం సంఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

## మనూర్‌లో హైమాస్ట్ లైట్ వెలుగులు

**మనూర్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మనూర్‌లో దసరా పర్వదినం రోజులు హైమాస్ట్ లైటు వెలుగులు విరజిమ్మాయి. గ్రామానికి చెందిన పంచల కిరణ్‌కుమార్‌రెడ్డి,మారుతిరెడ్డిలు హైమాస్ట్ లైట్లు బహుకరించగా పండగ రోజులైట్లను బిగించారు. హైమాస్ట్ లైట్ దాతలను గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఎంపిపి మాజీ ఉపాధ్యక్షులు రావాచారి, నాయకులు, ప్రజప్రతినిధులు ఆర్‌సంగారెడ్డి, సిద్దారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్, మధుసూదన్‌రావు, సచిన్, బిరదర్ సంగప్ప, లింగం, అశోక్, నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు పాల్గొన్నారు.

### మహాలయం కలెక్షన్ ప్రారంభం

భారత ప్రముఖ ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన రిలయన్స్ జ్యువెల్స్ భారతదేశపు గొప్ప వైవిధ్యమైన వారసత్వాన్ని ప్రతిబింబించే వివిధ కళలు సంస్కృతి, సంప్రదాయాలు, నమ్మకాల నుంచి ప్రేరణ పొందిన అనే సేకణలకు ప్రసిద్ది చెందింది. ఈ పండుగ సీజన్‌లో మహాలయ కలెక్షన్‌ను రిలయన్స్ ప్రారంభించింది.ఈ సందర్భంగా రిలయన్స్ జ్యువెల్స్ సీఈఓ సునీల్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ చాలా విస్తారమైన ప్రతిష్ఠాత్మకమైన వారసత్వ అందమైన వైవిధ్యమైన సంస్కృతిని కలిగి ఉందని, ప్రతి ఇక్కరూ భారతీయుడిగా గర్వపడేలా చేస్తుందన్నారు.